కర్నూలు | నంద్యాల
వార్త
12 జూలై , 2023 బుధవారం పేజీలు 4

# వాట్సాప్ కలర్ మార్పు అంటూ మోసం : జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, జూలై 11, ప్రభాతవార్త:** వాట్సాప్ కలర్ మార్పు అంటూ పింక్ లింక్ స్కామ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కారా ్యలయం నుండి ప్రకటన ఎస్పీ విడుదల చేశారు. వాట్సాప్ పింక్ లింక్ టచ్ చేస్తే మీ వ ్యక్తిగత సమాచారం మొబైల్‌లో ఉన్న డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతికి చేరుతాయని హెచ్చరించారు. గ్రీన్ టిక్ వాట్సా ప్‌యాప్ యొక్క ఫీచర్ కానీ పింక్ లింక్ స్కామ్ లాంటిందని తెలిపారు. వాట్సా ప్ పింక్ లింక్ పట్ల జాగ్రత్త వహించాలని ఎస్పీ కోరారు. రోజు రోజుకు టెక్నాలజి అభివృద్ధి చెందుతున్న సరికొత్త విధానాల్లో ఫీచర్ అప్స్‌తో మొబైల్ యాప్స్ అప్‌డేట్ అవు తుంటాయన్నారు. ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళ్లు వాట్సాప్ పింక్ లింక్‌ను యూజర్లకు పంపుతారని పొరపాటున ఆ లింక్‌ను క్లిక్ చేయగా ఖాతాలో ఉన్న సొమ్ము మాయం అవుతుందని ఆయన తెలిపారు. మొబైల్‌లో ఉన్న ఫోటోలు విడియోలు కాంట్రాక్ట్స్ నంబర్లు, బ్యాంకు వివరాలు ఇతరత్రా వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ళ చేతిలోకి చేరకుంటాయన్నారు.



రిజిస్ట్రేషన్ కోసం అంటూ వ్యక్తిగత వివరాలు సేకరించి మొబైల్ నంబర్‌కు ఓటిపి సైబర్ నేరగాళ్లు పంపుతారు. మేసేజ్ వచ్చిన ఓటిపిని మొబైల్ నందు ఎంటర్ చేయగానే మన మొబైల్ పూర్తిగా సైబర్ నేరగాళ్ళ చేత రిమోట్ కంట్రోల్ యాక్సిస్ చేయబడుతుందని తెలిపారు. గంటల వ్యవధిలోనే బ్యా ంకు ఖాతాలో నగదు మాయం అవుతుందన్నారు. కాంట్రాక్టు నంబర్లు తరుచు పింక్ వాట్సప్ లింక్ ఫార్వర్డ్ చేయబడుతుందన్నారు. ప్రజలు ఏవరైనా ఈ తరహాలో మోసానికి పాల్పడితే వెంటనే సైబర్ కాల్స్ కంప్లయిట్ నంబరు 1930కి లేదా 9154987034కు కాల్ చేయండి తెలిపారు.

## సేవాగుణంతో..
## పనులు చేస్తున్న వాలింటర్లపై..
# అనుచిత వ్యాఖ్యాలు సరికాదు
### - ఎంపీ సంజీవ్‌కుమార్



**కల్లూరు, జూలై 11, ప్రభాతవార్త:** సేవా గుణంతో పనులు చేస్తున్న వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అరోపణలు చేయడం తగదని కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యా లయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక కుట్ర జరుగుతుంది. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 2 లక్షల కోట్ల రూపాయలు పేదలకు పంచిపెట్టారు. దీన్ని జీర్ణించుకోలేకపోయిన పవన్ వారహి పేరుతో నిర్వహిసు ్తన్న కార్యక్రమంలో రాష్ట్రంలో వాలంటీర్లు హ్యూమన్‌ట్రాఫికింగ్ చేస్తున్నారు, మహిళల డేటా బయటకు పంపుతున్నారు. అని చెప్పడం దారుణమైన విషయమన్నారు. కరోన సమయంలో బంధు మిత్రులు ఇళ్ళకు రానప్పుడు వాలంటీర్లు ఇళ్ళకు తిరిగి మందులు పంపిణి చేశారని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో తనస్థాయి దిగజార్చుకుంటున్నారని పేర్కొన్నారు. వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాయ్ రాజా కాయ్..!

- నంద్యాల జిల్లాలో పేకాట అడ్డాగా బనగానపల్లె నియోజకవర్గం
- గంటల వ్యవధిలో చేతులు మారుతున్న కోట్లు ..
- తరలివస్తున్న 3జిల్లాల ఆటగాళ్లు.. సరిహద్దు ప్రాంతాలే కేంద్రాలు
- ప్లేసులు మార్చుతూ మొబైల్ కేంద్రాల నిర్వహణ ..
- అంతా పోలీసుల కనుసన్నల్లోనే అంటున్న ప్రజలు
- రాజకీయ నేతల అండపైనా పెద్ద ఎత్తున చర్చ ..
- చర్యలు లేక పోవడంతో ఉన్నతాధికారుల ప్రమేయంపై అనుమానాలు



**కాయ్ రాజా కాయ్ .. లోపల బయటా .. ఆకు తిప్పేస్తే చాలు ఆస్థులు కరిగినట్లే .. ప్రస్థుతం బనగానపల్లె నియోజకవర్గంలో 'మూడు ముక్కలు .. ఆరు ఆకులు' అన్నచందంగా పేకాట వర్ధిల్లుతోంది. నంద్యాల జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గం కొంత కాలంగా పేకాట అడ్డాగా మారింది. అసాంఘీక కార్యకలాపాలను అడ్డుకోవాల్సిన కొందరు అధికారులే 'కంచె చేను మేసే' విధంగా వెన్నుతట్టి ప్రోత్సహిస్తుండడంతో అసాంఘీక శక్తులకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. కర్నూల్, కడప, అనంతపురం జిల్లాల సరిహద్దు ప్రాంతాల కొండలనే అండగా ఎంచుకొని అసాంఘీక శక్తులు రెచ్చి పోతున్నారు. ప్రతిరోజు తమదైన శైలిలో ఎప్పటికప్పుడు ప్లేసులు మార్చుతూ మొబైల్ కేంద్రాల వలే పేకాట కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.**

*కొలిమిగుండ్ల, ప్రభాతవార్త :*



నిర్వాహకులు పేకాట రాయుళ్లకు అన్ని సౌకర్యాలను నిమిషాల్లో పేకాట స్థావరం వద్ద సమకూరుస్తారు. దీంతో గంటల వ్యవధిలోనే లక్షలాది రుపాయాలు చేతులు మారుతూ 'మూడు ముక్కలు .. ఆరు ఆకులు' అన్నచం దంగా పేకాట నిర్వహణ కొనసాగిస్తున్నారు. పోలీసుల అండతో నాలుగైదు గ్యాంగ్‌లుగా విడిపోయి నియోజకవర్గంలోని అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, బనగానపల్లె తదితర మండలాల పరిధిలోని జిల్లా సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా ఎంచుకొని పేకాట నిర్వహణ పెద్ద ఎత్తున సాగుతోందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

● వివరాలు 2లో

## ప్రజలకు మరింత చేరువగా..
# జగనన్న సురక్ష
### - ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

**మహానంది, జూలై 11, ప్రభాతవార్త :** ప్రజలకు మరింత చెరువుగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మంగళవారం వచ్చారు. గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామ నాయకులు వైసీపీ నాయకులు స్వాగతం పలికారు. గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్షకార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప అలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు మరింత చెరువై 11 రకాల ధృవపత్రాలను ప్రజలకు అందజేస్తుంది. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం అర్హులైన ధరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్లు కులం, ఆదాయం, కౌలుకార్డులు, తదితర ధృవపత్రాలు లబ్దిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైకాపాలో .. పైరవీలకే .. పదవులు..!

- పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన సీనియర్లకు గుర్తింపు లేదు.!
- అధిష్టానం తీరుపై దూరంగా ఉంటున్న సీనియర్లు



**కోడుమూరు, జూలై 11, ప్రభాతవార్త ః** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భాం నుంచి కోడుమూరు నియోజకవర్గంలో పనిచేసిన సీనియర్లకు సరైన గుర్తింపు లభించక పోవడంతో ఆ క్యాడర్ అంతా పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీలోకి నిన్న.. మొన్న వచ్చిన వారికే రాజకీయ పదవులు,నామినేటేడ్ పదవులు ఇవ్వడం పట్ల పార్టీలో అంతర్గతంగా అంసతృప్తి మొదలైందనేది తెలుస్తోంది. అధిష్టానం దగ్గర పైరవీలు చేసిన వారికే పదవులు లభిస్తునా ్నయని నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో వైకాపాలోని క్యాడర్ అధిష్టానంపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న సినియర్ నేత క్రిష్టారెడ్డి ః రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామ సినియర్ నేత క్రిష్టారెడ్డి నేడు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం గమనార్హం. రాష్ట్ర వైకాపా అధిష్టాన అధినేతల వ్యవహార శైలిపైనే ఆనేత అలకపాన్పు వేశారని తెలుస్తోంది. ధీర్ఘకాలికంగా పనిచేసిన వారి గురించి సరైన గుర్తింపు ఇవ్వక పోవడంతో ఆయన క్యాడర్ అంతా నిరాశ చెందుతున్నట్లు సర్వత్రావ్యక్తం అవుతోంది. పార్టీ ఆవిర్భావంలో కోడుమూరు మండలంలో ధీర్ఘకాలంగా పాతుకు పోయిన రాజకీయ పార్టీలకు ధీటుగా ఎదురొడ్డి పార్టీ మనుగడకు ఎంతో కృషి చేసిన విషయం ఇక్కడి వారందరికీ తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా తరుపున పోటీ చేసిన అభ్యర్థుల విజయాలకు ఎంతో కృషి చేశారన్న విషయం ఈ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో విచారించినా అందరి నోటా క్రిష్టారెడ్డి మాటే వినపడుతుంది. ఆ నేత కృషితో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది ప్రజాప్రతినిధులు అయిన వారున్నారు. వారి గెలుపు కోసం సర్పంచులకు, ఎంపిటీసీల అభ్యర్థుల గెలుపుకు పార్టీ నుంచి సహాయం అందక పోయిన ఆ నేతనే స్వంత ఖర్చులు భరించి ఎన్నికల్లో ప్రత్యర్థి రాజకీయ పార్టీకి చుక్కలు చూపించి స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇలా పార్టీ కోసం కృషి చేసిన నేతకు నేడు ఇంటికే పరిమితం కావడం శోచనీయం. పార్టీలో సినియర్లకు సముచిత స్థానం లభించక పోవడంతో ఆయనతో పాటు ఆ నేత క్యాడర్ అంతా తీవ్ర అసంతృప్తిలో ఉంటున్నట్లు సమాచారం.ఇది ఇలా ఉండగా వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైకాపా పార్టీనే అధికారం చేపట్టాలనే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్న అందరికీ తెలిసిందే. అయితే పార్టీలో నెలకొంటున్న అంతర్గత రాజకీయ పరిణామాలను గుర్తించే దిశగా కోడుమూరు నియోజకవర్గ వైకాపాలో అడుగులు వేయడం లేదని తెలుస్తోంది.

# పాఠశాలను 'మోడల్'గా మార్చాలి

- రూ.12లక్షలతో మోడల్‌స్కూల్‌లో సైన్స్ ల్యాబ్ ప్రారంభం..
- కోరమండల్ సహకారంతో జిల్లాలో కోసిగికి ప్రాధాన్యత..
- వాటర్‌ప్లాంట్‌తో పాటు స్కూల్‌లో లాబోరేటరీని ప్రారంభించిన ఎంఎల్ఎ..



**కోసిగి, జూలై 11, ప్రభాతవార్త** జిల్లాలోనే అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి ప్రాంతంలో నెలకొల్పిన ఏపి మోడల్ స్కూల్‌ను అన్ని రంగాల్లో మోడల్‌గా మార్చి జిల్లాలో ఆదర్శంగా నిలుపాలని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. మంగళవారం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కోసిగిలోని ఏపి మోడల్ స్కూల్‌లో రూ.12 లక్షలతో వాటర్‌ప్లాంట్, సైన్స్ ల్యాబ్‌లను కోరమండల్ జాతీయ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, అశోక్‌రెడ్డిల నేతృత్వంలో ప్రారంభించారు..ఈ కార్యక్రమానికి మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, జిల్లా విద్యాధి .కారి రంగారెడ్డి, ఎపిమోడల్‌స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ పాల్ సామేల్, శాస్త్రవేత్త సుజాత, ఆదోని డివిజన్ వ్యవసాయా సహాయ సంచాలకులు గిరిష్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎంఎల్ఎకు పూర్ణకుంభంతో పాటు సాంప్రదాయ పద్దతిలో వేద మంత్రాల మధ్య స్వాగతం పలికారు.. ముందుగా మోడల్‌స్కూల్ వసతి గృహంలో శుద్ది మంచినీటి ప్లాంట్‌ను ఎంఎల్ఎ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసారు.. అనంతరం పాఠశాలలోని ల్యాబ్ గదులలో సైన్స్‌కు సంబందించిన ఫిజిక్సు, కెమిస్ట్రీ, జులాజికల్ అంశాలకు చెందిన ల్యాబ్‌లను కోరమండల్ అధికారులతో కలసి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సమీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంఎల్ఎ మాట్లాడారు..రాష్ట్రంలోనే కోసిగి ప్రాంతం అక్షరాస్యతలో ఎంతో వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపబడిందన్నారు.. ఈలాంటి చోట అక్షరాస్యతకు సంబందించి పనులు చేయాలని ధృఢసంకల్పంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని కోర మండల్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్ వారితో నిర్వహించ బడడం ఎంతో హర్షనీయమన్నారు.. ముఖ్యంగా ఈ పాఠశాలకు కావాల్సిన ల్యాబ్‌ను అమర్చడానికి కోరమండల్ వారు ముందుకు రావడం అభినందనీయ మన్నారు.. ముందుముందు ఇంకా ఈలాంటి మంచి సేవలను అందించాలని కోరమండల్ వారిని కోరారు.. ఇక పాఠశాలలో చదువుకునే పిల్లలు శ్రద్దతో చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు.. ఉన్నతమైన చదువులు చదువుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే సైన్స్ ల్యాబ్ ద్వారా పరీక్షలను నిర్వహించి ఉన్నతమైన విద్యను అభ్యసించాలన్నారు.. ఇకపై మండలస్థాయిలో మంచిమార్కులు తెచ్చుకునే పిల్లలకు తమ కోరమండల్ తరుపున స్కాలర్‌షిప్‌లను ప్రతి సంవత్సరం అందిస్తామని అశోక్‌రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు మహంతేష్‌స్వామి, బెట్టన్నగౌడ్, శ్రీనివాసరెడ్డి, ఎంఈవో నాగేశప్ప, మార్కెట్‌యార్డు ఛైర్మన్ మఠం శరణమ్మ, నాడిగేని నరసింహులు, మాజీ జెడ్‌పిటిసి దళవాయి మంగమ్మ, యువనాయకులు జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు,, జిల్లాలోని మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్‌లు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

# లోకేష్ యువగళం పాదయాత్ర వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు

- 2 వేల కిలోమీటర్ల మైలురాయి సందర్భంగా నంద్యాల్లో సంతోష ర్యాలీ



**నంద్యాల, జూలై 11, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందదర్భంగా నంద్యాల పట్టణంలో మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు తెలుగుదేశం కార్యకర్తలతో, నాయకులతో పట్టణంలో ఊరేగింపుగా ఆనందర్యాలీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 1000 కిలోమీటర్ల పాదయాత్రలో మైలురాయిని చేరుకున్న సందర్భంలో తల్లి నారా భువనేశ్వరీ పాదయాత్రలో పాల్గొని ఉత్సహభరితంగా అందరికి అభివాదం తెలుపుతూ ఉత్సాహాన్ని నింపారు. యువగళంలో నారా లోకేష్ వెంట ఉన్న వాలంటీర్లకు నారా భువనేశ్వరీ స్వయంగా భోజనం వడ్డించి కొడుకుతోపాటు ప్రయాణం చేస్తున్న వారి కుటుంబాలకు ధన్యవాదాలు తెలిపి అందరి అభిమానాన్ని ఆకట్టుకున్నారు. మంగళవారం కావలిలో 2 వేల కిలోమీటర్ల పాదయాత్ర మైలురాయిని చేరుకోవడంతో నంద్యాల పట్టణంలోని టిడిపి శ్రేణులకు, నాయకులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. పాదయాత్రలో ప్రతినియోజకవర్గంలోను నారా లోకేష్‌కు బ్రహ్మరథం పడుతున్నారని వైసీపీ ఎమ్మెల్యేలు చేసిన అరాచకాలు, భూకబ్జాలు ప్రజలకు తెలియజేస్తు పాదయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. పట్టణంలోకార్యకర్తలు పాదయాత్రగా బయలుదేరి ఎన్‌టిఆర్ కాంప్లేక్స్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పీఠంపై కూర్చునేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. పాదయాత్ర చేస్తుంటే వైసీపీ నాయకుల్లో గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయని ప్రజా వ్యతిరేకతతో వైసీపీని పారద్రోలేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోస్పాడు, నంద్యాల టిడిపి నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# నేడే తులసిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరిక...

- నంద్యాల వైపు రాష్ట్ర నేతల చూపు
- నారా లోకేష్ సమక్షంలో చేరేందుకు రంగం సిద్దం
- న్యాయసేవల ద్వారా తులసిరెడ్డికి పేదల్లో గుర్తింపు
- నంద్యాల నియోజకవర్గంలో బలంగా మారునున్న టిడిపి

**నంద్యాల, జూలై 11,ప్రభాతవార్త:** నంద్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. తులసిరెడ్డి అభిమానులు, టిడిపి కార్యకర్తలు దాదాపు 300 వందల వాహానాలలో నెల్లూరుకు తరలివెళ్ళనున్నారు. దీంతో నంద్యాల నియోజకవర్గంలో జరగనున్న పరిణామాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారనున్నాయి. ఎందు కంటే ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబునాయుడుకు అత్యంత సన్నిహితంగా ఉండే టిడిపి నాయకుడు విద్యావేత్త, కాపు వర్గానికి చెందిన శాంతిరాముడు సి.యం.జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన సంగతి తెలిసిందే. అయితే శాంతిరాముడు వైసిపిలోకి చేరేందుకు ఎన్నో రకాల ఒత్తిళ్ళకు గురి చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే తప్పని పరిస్థితిలో శాంతిరాముడు వైసిపిలోకి చేరినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో టిడిపి బలం తగ్గిందని వైసిపి నాయకులు అంచనా వేసినట్లు సమాచారం. అయితే ఈ సంఘటన జరిగిన కొద్ది రోజులకే వైసిపి నుంచి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి టిడిపి లోకి చేరేందుకు సిద్దం కావడంతో నంద్యాల రాజకీయాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు తెరలేపాయి. ఎందుకు అంటే తులసిరెడ్డి ఆషామాసిగా కాకుండా భారీ స్థాయిలో అభిమానులతో దాదాపు 300 వందల వాహానాలలో వెళుతుండడమే ఇందుకు కారణం. అంతేకాకుండా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తులసిరెడ్డి టిడిపిలోకి చేరనున్నారు. ఈ క్రమంలో తులసిరెడ్డి అభిమానులు, కార్యకర్తలు నంద్యాల పట్టణంలో ఎక్కడ చూసిన మాజీ సి.యం. నారా చంద్రబాబునాయుడు, తులసిరెడ్డి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



# కాయ్ రాజా కాయ్ ..

(మొదటి పేజీ తరువాయి ) :
అనంతపురం, కర్నూల్, కడప జిల్లాలకు చెందిన వందలాది మంది బడా బాబులు దర్జాగా కార్లలో వచ్చి జూదం ఆడుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా వుందో అర్థమవుతుంది. ఏ గ్యాంగ్ ఎక్కడ ఆడినా రోజు వారి మామూళ్లు అయా పరిధిలోని అధికారుల చెంతకు చేరాల్సిందేనని పలువురు పెర్కొంటున్నారు. స ంజామల మండలంలోని కడప జిల్లా సరిహద్దు ప్రాంతం, కొలిమిగుండ్ల మండలంలోని అనంతపురం జిల్లా సరిహద్దు ప్రాంతమైన తాడిపత్రి, యాడికి సమీపాల్లో, అవుకు మండలంలోని ఎర్రమల కొండలు తదితర బనగానపల్లె నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలను ఎంచుకొని కొందరు చోటా నాయకులు అధికారుల అండతో పేకాట నిర్వహణ కొనసాగిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వున్నాయి. అయితే ఈ పేకాట గ్యాంగ్‌లు ఏ ప్రాంతంలోనూ వరుసగా తమ కార్యకలాపాలు కొనసాగించరు. ప్రతి రోజు తమ తావులు మార్చుకుంటూ ఆటగాళ్లకు సెల్ ఫోన్స్ ద్వారా సమాచారాన్ని అందిస్తారు. ఒకరికొకరు సమాచారం తెలుసుకొని, క్షణాల్లో ఆటగాళ్లు అక్కడికి చేరుకుంటారు. ఈ కోవలో ఇటీవల అవుకు ప్రాతంలో పెద్ద ఎత్తున పేకాట డంప్ బయటపడింది. పదుల సంఖ్యలో కార్లు, లక్షలాది రూపాయల డబ్బు స్వాధీన పరుచుకున్నారు. దీనిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సైతం మౌనంగా వుండటంపై జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. పేకాట నిర్వహణకు ఆశాఖ అధికారులు ఉన్నత స్థాయిలోనే అండదండలు అందిస్తున్నారా అన్న అనుమానాన్ని ప్రజలు బహిరంగంగానే వ్యక్తపరుస్తున్నారు. మరోవైపు నియోజవవర్గంలోని కొందరు అధికార పార్టీ నాయకులు సైతం సులభమైన ఆదాయ మార్గం కావడంతో ఈ మార్గాన్ని ఎంచుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండ .. నాయకుల దండతో .. దళారులు రెచ్చి పోయి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. దీంతో పోలీసు శాఖపైనే ప్రజలకు విశ్వాసం పోయోలా వుందని ఆశాఖ వింది స్థాయి ఉద్యోగులే పెర్కొంటుండడం గమనార్హం. కొందరు పోలీసు అధికారులు చేస్తున్న పనులకు మొత్తం శాఖకే మచ్చగా మారిందని పలువురు వాపోతున్నారు.

**గ్రామ స్థాయిల్లోను విస్తరిస్తున్న పేకాట:**
ఓవైపు కొన్ని ముఠాలు పెద్ద ఎత్తున స్థావరాలు ఏర్పాటు చేసి పేకాట నిర్వహిస్తుండగా, గ్రామ స్థాయిలోనూ జూదం చాపకింద నీరులా విస్తరిస్తోందని పలువురు పెర్కొంటున్నారు. గ్రామ స్థాయిలో కొందరు లీడర్లుగా చలామణి అవుతున్న వ్యక్తులు, పోలీసులను మ్యానేజ్ చేసుకొని పేకాట కొనసాగిస్తున్నారని పెర్కొంటున్నారు. దీంతో గ్రామీణ ప్రజలు సైతం పేకాటకు బానిసలుగా మారుతున్నారు. ఈ కోవలోనే బనగానపల్లె నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో పోలీసులకు నిత్యం పేకాట రాయుళ్లు పట్టుబడుతూనే వున్నారు.

**సంపాదనే లక్ష్యంగా పోలీసు అధికారులు:**
బనగానపల్లె నియోజకవర్గంలోని ఆదాయ వనరులు కలిగిన ప్రాంతాల పోస్టింగ్‌ల కోసం, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల వద్ద పెద్ద ఎత్తున పైరవీలు చేసి పోస్టింగ్‌లు దక్కించుకుంటున్న కొందరు పోలీసు అధికారులు సంపాదనే లక్ష్యంగా పని చేస్తున్నారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. తమ ఆదాయం కోసం పేకాట, నాటుసారాను ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు సైతం పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఈక్రమంలోనే కొంత కాలంగా స్థబ్దతగా వున్న నాటు సారా విక్రయాలు తిరిగి మళ్లీ ఊపందుకున్నాయి. కొలిమిగుండ్ల, అవుకు, బనగానపల్లె మండలాల పరిధిలోని అనేక గ్రామాల్లో నాటుసారా రోజురోజుకు విస్తరిస్తోందని ప్రజలు వాపోతున్నారు.

# కృష్ణా నది పై ఐకానిక్ బ్రిడ్జి వద్దు.. బ్యారేజీ కామ్ బ్రిడ్జి ముద్దు

: రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో నిరసన కార్యక్రమం
: రాయలసీమ సాగునీటి జలాలపై కేంద్రం అన్యాయం చేయడం తగదు
: ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి మిరియాలు దాసుకు వినతి పత్రం అందజేసిన రైతన్నలు



ఆత్మకూరు జులై 11 ప్రభాతవార్త

రాయలసీమ ప్రజలకు సాగునీరు త్రాగునీరు శాశ్వత పరిష్కార మార్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూపించాలంటూ రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ఉద్యమానికి సీమ రైతులు ఊపిరి పోస్తున్నారని సీమ రైతులు నిరసన జ్వాలలు మొదలుపెట్టారు సోమవారం ఆత్మకూరులోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట పలు మండలాలకు చెందిన రైతులు నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండల పరిధిలోని రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో సిద్దేశ్వరం సమీపంలో కృష్ణానదిపై కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఐకానిక్ బ్రిడ్జి వద్దు.. బ్యారేజీ కమ్ బ్రిడ్జి నిర్మించాలంటూ అతిథి హోటల్ నిర్వాహకులు రాయలసీమ ఉద్యమకారుడు రమేష్ రామచంద్రారెడ్డి వెంకటేశ్వర్లు ఈశ్వరయ్య లోకేష్ మల్లికార్జునలు రెవెన్యూ డివిజన్ అధికారి మిరియాల దాసుకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో డివిజన్ స్థాయి అధికారులకు రాయలసీమ స్థితిగతులపై వినతి పత్రం అందజేయడం జరిగిందని వివరించారు కేంద్ర ప్రభుత్వం సీమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే నాయకులు ముందుకొచ్చినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ సాగునీటి త్రాగునీటి అభివృద్ధిపై చిన్న చూపు చూడడం సరైంది కాదని సూచించారు సీమలో నిత్యం కరువు, వలసలు మరియు ఎన్నో ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని గుర్తు చేశారు సీమకు అన్యాయం జరుగుతే మరింత ఉధృతంగా మరో అవకాశం ఉందని ఉద్యమకారులు రైతన్నలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

# అవగాహన ర్యాలీ

**అవుకు, జులై11,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉప్పలపాడు వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11వ తేది ప్రపంచ జనాభా దినోత్సవం కుటుంబ నియంత్రణ పద్ధతులు, లింగసమానత్వం, జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని అందులో భాగంగానే అవుకు పట్టణంలో ర్యాలీలో మేం ఇద్దరం మాకు ఒక్కరు, అధిక జనాభా దేశప్రగతికి అవరోధం, ఇద్దరు ముద్దు ఒక్కరే ముద్దు, చిన్న కుటుంబం చింతలేని కుటుంబం, కుటుంబ నియంత్రణ పాటిస్తే ఆరోగ్యకరమైన కుటుంబం సాధ్యమనే నినాదాలు చేస్తూ పట్టణ పురవీధుల గుండా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది మల్లేశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్ కమల్ సాహెబ్, వేణుగోపాలరాజు, దానమ్మ, తెరెసమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మహమ్మద్ సల్మాన్, జ్యోతిబాయి, ఆరోగ్య కార్యకర్తలు ప్రతాప్, దానమ్మ, మదారమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులను వేగవంతం చేయండి

**పత్తికొండ, జులై11,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు డీఈఓ లక్ష్మినారాయణ సూచించారు. పాఠశాలల్లో నాడు-నేడు పనులు పెండింగ్ పనులను సొంత పనుల్లా భావించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పత్తికొండ మండలంలో సెకండ్ ఫేజ్‌లో 27 పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న నాడు-నేడు పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు చేసేవారిని ప్రతి స్కూల్లో ప్రధానోపాధ్యాయుడు, విద్యాకమిటీ చైర్మన్, పేరెంట్స్ కమిటీ సభ్యుల మేరకు పనులు పారదర్శకంగా చేయాలని ఆయన సూచించారు. పెండింగ్‌లో ఉన ్న పాఠశాలల్లో టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు, నీటి వసతి, ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యం వంటి పనులను వెంటనే చేపట్టాలని ఆయన సూచించారు. ఈ పనులకు కావాల్సిన నిధులు ఉన్నాయని నిధులులేవని ఎవరు కూడా పనులు చేయకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం పందికోన గ్రామంలో నాడు-నేడు పనులను ఆయన తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంఈవో మస్తాన్‌వలి, ఏఈ అజాద్ బాషా, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ యువగళం పాదయాత్ర

**గడివేముల, జులై11, ప్రభాతవార్త ;** నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2 వేల కి.మీ. పూర్తి చేసుకుందన్న సందర్భంగా గడివేముల మండలంలోని టీడీపీ కార్యాలయం ముందు మంగళవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వారి బాధలను తీరుస్తూ నారా లోకేష్ ముందుకెళ్తున్నాడన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలన్నీ పరిష్కారమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బ శ్రీనివాసరెడ్డి, దేశం వెంకటకృష్ణారెడ్డి, జమ్మిచెట్టు సంజీవరెడ్డి, దేశం రమణారెడ్డి, దుబ్బ రామచంద్రారెడ్డి, దుబ్బ రమణారెడ్డి, దాసి నాగిరెడ్డి, అమరనాథరెడ్డి, గఫూర్, సలాంబాషా, నాగన్న, అవ్వారు శ్రీకాంత్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు సంఘీభావం

**కౌతాళం, జులై11, ప్రభాతవార్త ;** టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళారం నాటికి 2 వేల కి.మీ. పూర్తి చేసుకున్న సందర్భంగా కౌతాళంలో టీడీపీ పార్టీ కార్యాలయం నుంచి భారీగా ర్యాలీ నిర్వహించి యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. సంఘీభావ పాదయాత్రలో టీడీపీలోని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, మండల నాయకులు నీలకంఠరెడ్డి, నరసింహస్వామిమూర్తి, మేఘనాథ్, నగేష్, సతీష్‌నాయుడు, లక్కే గోవిందు, చిన్న, మూకయ్య, వలీ, కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సంఘీభావ యాత్రలో నాయకులు మాట్లడుతూ లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా 2 వేల కి.మీ. మైలురాయి చేరుకున్న శుభసందర్భంగా కాగడాల ప్రదర్శన నిర్వహించామన్నారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు మాట్లాడుతూ యువగళం విజయవంతం దిశగా చేరుకుందన్నారు. ప్రతిఒక్క కార్యకర్త కృషితో పార్టీ బలోపేతానికి కృషష చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో భారీ మెజార్టీతో టీడీపీని గెలిపిస్తామన్ననరు. నారా లోకేష్ పాదయాత్రను అవహేళన చేసిన వైసీపీ నాయకులకు నేడు చెంపపెట్టుగా 2 వేల కి.మీ. మైలురాయిగా నిలిచిందన్నారు. అనంతరం పార్టీ ఆవరణలో కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుంబళూరు చిన్న, మాజీ సర్పంచ్ చంద్ర, ఎన్టీఆర్ అభిమానులు, బాలయ్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్లతో వాహనదారులకు ఇక్కట్లు

**నందవరం, జూలై 11, ప్రభాతవార్త:** అసలే ఇరుకు రోడ్లు, అపై భారీ వాహనదారులకు అనునిత్యం ఇక్కట్లు. నిత్యం పెరిగిపోతున్న వాహనాల రద్దీతో విసిగి నరకప్రాయమైన ప్రమాదాలు తప్పడం లేదు. కాగితాలకు పరిమితమైన ప్రతిపాదనలతో అనునిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలుచోటుచేసుకుంటున్నాయి. ఆర్అండ్‌బి అధికారుల అలసత్వం, శాఖల సమన్వయ లోపంతో ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోలేకపోతుంది నందవరం, గంగవరం రహదారి. మండల కేంద్రమైన మేజర్ పంచాయితీలో రహదారులపై ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. వాహన రాకపోకలకు ఇరుకు రహదారిపై ప్రజల ఇబ్బందులకు గురవుతున్న విషయం అందరికి తెలిసిందే. అర్అండ్‌బి రహదారులు అడ్డగోలుగా అక్రమణలకు గురవుతున్నాయి. అధికారులు మాత్రం నందవరం రహదారుల విషయంపై మండిపాటు వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మంగళవారం ఎమ్మిగనూర ఆర్టీసి బస్సు విద్యార్థి బస్సు గంగవరం రహదారులలో ఇరుక్కుపోయి ప్రమాదం తృటిలో తప్పిందని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు రహదారి విషయంపై నిద్రవస్తును వీడి రహదారుల విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జనాభా నియంత్రణే దేశ సౌభాగ్యం

– ప్రపంచ జనాభా దినోత్సవంలో మానవహారం ర్యాలీ

**నంద్యాల, జూలై 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జనాభా నియంత్రణే దేశ సౌభాగ్యమని ప్రతికుటుంబ సంక్షేమమే మనప్రభుత్వ ధ్యేయంగా ఉండాలంటే జనాభా అరికట్టాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.రాగిరి వెంకటరమణ పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవంలో భాగంగా నేటి 24 తేది వరకు ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో ర్యాలీ చేపట్టి సాయిబాబానగర్‌లో వైయస్ఆర్ విగ్రహం వద్ద మానవహారం ఏర్పడ్డారు. ప్రపంచ జనాభాను అరికట్టేందుకు కుటుంబ నియంత్రణ తాత్కాలిక, శాశ్వత పద్ధతులపై అర్హులైన దంపతులను అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. 2027 సంవత ్సరానికి మనదేశం చైనా జనాభాను అధికమించే ప్రమాదం ఉందని తెలిపారు. వివాహ వయస్సుపై, కుటుంబ నియంత్రణ పద్ధతులపై, బిడ్డ బిడ్డకు ఎడమ పై అవగాహన కల్పించి తల్లిబిడ్డ సరక్షితంగా ఉండే విధంగా మాతృమరణాలు, శిశుమరణాలు జరగకుండా చర్యలు చేపట ్టాలని ప్రభుత్వ అదేశాల, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అదేశాలను పాటించి జిల్లా వైద్యసిబ్బంది అప్రమత్తం పాటించాలని సూచించారు. జనాభా నియంత్రణ అందరి ముఖ్య కర్తవ్యమని కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి దేశా జనాభాను అరికట్టడం మన సంకల్పం, కర్తవ్యం అన్నారు. ఈకార్యక్రమంలో డిఐఒ డా.మల్లిఖార్జునరెడ్డి ఆర్‌బిఎస్‌కె డిసి డా.కాంతారావు, నోడల్ ఆఫీసర్ డా.జగదీష్ చంద్రారెడ్డి, పరిపాలన అధికారి డా.చంద్రశేఖర్, డా.ప్రసన్నలక్ష్మీ, డిపిఎంఒ డా.శ్రీమన్, డిఎంఒ కనకరాజు, ఎస్ఓ సుజాత, డిఇఎంఒ రవీంద్రనాయక్, హెల్త్ ఎడ్యూకేటర్ మద్దిలేటి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, అశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమస్యలపై నూనెపల్లె జంక్షన్ దిగ్గంధం

–36 గంటల ధర్నా విజయవంతం – రాత్రి సమయాల్లో కూడ అక్కడే పడక

**నంద్యాల, జూలై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్లు, టీచర్లపై ఉక్కుపాదం మోపుతుందని సమస్యలుపరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమ, మంగళవారాల్లో జిల్లా కలెక్టరు ఎదురుగా 36 గంటల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి సమయాల్లోకూడ అక్కడే పడుకొని జాగరణతో ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి సిఐటియు రా ష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిఐటియు నాయకులు నాగరాజు, యేసురత్నం, తోటమద్దులు, మహామ్మద్ గౌస్, భాస్కర్‌రెడ్డి, లక్ష్మణ్, బాలవెంకట్, వెంకటలింగం, శివరాం. రత్నమయ్య, భాస్కర్‌లతో పాటు జిల్లా నలుమూలల నుంచి 2500 మంది పాల్గొన్నారు. అంగన్‌వాడీ వర్కర్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ కన్నా ఎక్కువ వేతనాల ఇస్తామని వాగ్దానం చేశారు. నాలుగు సంవత ్సరాలు అయినా అమలు కాలేదన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. సమస్యలు పరిస్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా లక్షమంది అంగన్‌వాడీ కార్యకర్తలు సెంటర్లు మూసివేసి నిరవధిక సమ్మెకు వెళ్తామని, ప్రభుతా ్వనికి పుట్టగతులు ఉండవన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, గ్రాడ్యువిటి ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని హెల్పర్‌లకు ప్రమోషన్లు ఇవ్వాలి, రాజకీయజోక్యం అరికట్టాలి. అంగన్‌వాడీ విద్యను బలోపేతం చేయాలి, పిల్ లలకు యూనిఫాం, అమ్మఒడిపథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిఆర్వో పుల్లయ్యకు వినతిపత్రాన్ని అందించారు. ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని వారు తెలిపారు.

# వైకాపా పతనం ప్రారంభమైంది- తెదేపా నేతలు

జూపాడుబంగ్లా, జూలై 11, ప్రభాతవార్త

తెదేపా ప్రకటించిన మినీ మేనిపెస్టోతో వైకాపా పతనం ప్రారంభమైందని తెదేపా నేతలు అన్నారు. టిడిపీ నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో మంళవారం తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జూపాడుబంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మట్లాడుతూ జగన్ నాగేళ్ల పాలనలో జరిగిన విధ్వంసాలు, అరాచకాలు, అక్రమాలు, హత్యలు, అత్యాచారాలు , నవరత్నాల పేరిట పేదలకు చేస్తున్న మోసం గురించి వివరించారు. ఈ సంధర్భంగా మాండ్ర మాట్లాడుతూ వైకాపా పాలన పట్ల ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. అరాచక పాలనను అంతమొందించేందుకు రాష్ట్రప్రజలు సిద్దమవుతున్నారన్నారు. లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి వైసీపి నేతల గుండెల్లో రైళ్లు పరుగెతున్నాయన్నారు. ఒక్క ఛాన్స్ అని చెప్పి గద్దె నెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్న తీరును పాదయాత్రలో లోకేష్ బట్టబయలు చేస్తున్నాడన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు. జగన్ బటన్ నొక్కుడు వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. అభివ ృద్ధి లేని అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరిట చంద్రబాబు విడుదల చేసిన ఎన్నికల ప్రణాళిక చూసి వైకాపా వెన్నులో వణుకు పుడుతుందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం జాతీయ రహదారుల చట్టం-1956 కింద భూసేకరణ చేపడతారన్నారు. పరిహారం 2013 చట్టం ప్రకారం చెల్లించాలన్నారు. నోటిఫికేషన్ వెలువడే నాటి కన్నా మూడేళ్ల ముందు నుంచి ఆ ప్రాంతంలో క్రయ విక్రయాలు పరిశీలించి, అందులో అత్యధిక ధర చెల్లించిన మొత్తంలో సగం ధర లేదా మార్కెట్ విలువ ఏది ఎక్కువగా ఉంటే దాన్నే ప్రామాణికంగా తీసుకొని పరిహారం నిర్ణయించాల్సివుందన్నారు. ప్రయివేట్ మార్కెట్లో భూమి విలువ కోట్లలో వుందని, ప్రభుత్వం చెల్లించే పరిహారం రూ.లక్షల్లో ఉందన్నారు. రైతులు పరిహారం విషయంలో ఎవ్వరు అధైర్య పడవద్దని ,ఈ విషయంలో తాము హైకోర్టులో రిట్ వేయడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల, నందికొట్కూరు నియోజకవర్గాల పరిశీలకుడు దేవెళ్ల మురళి, టిడిపి నాయకులు జయసూర్య, కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లయాదవ్, మాజీ ఎంపిపి వీరం ప్రతాపరెడ్డి, మోహన్‌రెడ్డి, గిరీశ్వరరెడ్డి, కడియం సురేష్ బాబు, వేణుగోపాల్, కాగుల శంకర్, సంపత్ కుమార్, శివరామిరెడ్డి, రమణారెడ్డి,, వేణు గోపాల్‌రెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి మాహబూబ్ వుశేన్, వీరారెడ్డి, బాబు, రవి తదతరులు పాల్గొన్నారు.

# రేపు మండల సర్వసభ్య సమావేశం

**బనగానపల్లె, జూలై11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల సర్వసభ్య సమావేశం ఈనెల 13వ తేది నిర్వహించనున్నట్లు ఎంపిడివో ఏ.శివరామయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనంలో ఎంపిపి మానసవీణ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. సమావేశానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొననున్నట్లు ఆయన తెలియజేశారు. కావున మండలంలోని జెడ్పీటీసీ సభ్యులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలతో హాజరవ్వాలని ఆయన కోరారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లల పై అవగాహన

**చాగలమర్రి, జూలై11, ప్రభాతవార్త:** మండలంలోని చింతలచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో తిరుపతి ఆర్ఎఎస్ఎస్ఏ కాలేజి ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఏ.స్వాతి, పి.స్వాతిలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల గురించి అవగాహన కార్య క్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు అంటే ఎవరు, ఎన్ని రకాలు ఉంటారు, అలా వారు పుట్టడానికి కారణాలను వివరించారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఎలాంటి హక్కులు, సదుపాయాలు కల్పిస్తుందన్న అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి, పీడీ శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్లిన పోలీసులకు ఘనసన్మానం

**బేతంచెర్ల, జూలై11, ప్రభాతవార్త:** బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో, సచివాలయాల్లో పోలీసు విధులు నిర్వహిస్తు బదిలీ పై వెళ్లినా హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్, మహిళా పోలీసులకు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐ శివశంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనసన్మానం చేశారు. హెడ్‌కానిస్టేబుళ్లుగా బాలాజీ సింగ్, చంద్రశేఖర్, కానిస్టేబుల్‌గా నాగరాజు, షాహినా, సచివాలయ మహిళా పోలీసులుగా చిన్న లక్ష్మిదేవి, రాధా, పావనిలు మండలంలో విధులు నిర్వహించి ఇటీవల జిల్లాలోని వేరు వేరు ప్రాంతాలకు బదిలీ పై వెళ్లారు. వీరిని దుశ్శాలువలు, పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ శివశంకర్ నాయక్ మాట్లాడుతూ హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా పోలీసులు స్టేషన్‌కు అందించిన సేవలను కొనియాడారు. బదిలీ పై వెళ్లినా స్టేషన్లలో ఇలాగే విధులు నిర్వహిస్తూ అధికారుల మన్ననలను పొందాలని హితవు పలికారు. మండలంలో సచివాలయ మహిళా పోలీసుల సేవలు అభినందనీయమన్నారు. బుగ్గానిపల్లె సచివాలయంలో మహిళా పోలీసుగా పనిచేస్తున్న లక్ష్మిదేవి సేవలకు డీజీపీ కార్యాలయం నుండి ప్రశంసాపత్రం అందుకోవడం హర్షణీయమని ఆయన అన్నారు. ప్రతిఒక్కరు విధుల పట్ల అంకితభావంతో పనిచేసి మరింత ఉన్నతాధికారుల ప్రశంసాలు, మన్ననలను పొందాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లింగమయ్య, హెడ్‌కానిసే ్టబుళ్లు ఎం.వి.రమణ, తిరుపాల్ నాయక్, కానిస్టేబుళ్లు గిరి, గురుబాబు, మద్దిలేటి, మధుమహేష్, రమేష్, ఎస్‌బీ సూర్యనారాయణ, పోలీస్ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# తరం లఘు చిత్రంలో ఆదోని వైసీపీ నాయకుడు...

**ఆదోనిటౌన్, జూలై11, ప్రభాతవార్త ;** హిందూ సాంస్కృతిక, సంప్రదాయాలు, బ్రాహ్మణ ఆచార వ్యవహారాలు, బ్రాహ్మణుడి మెడలో ఉన్న జంధ్యం యొక్క పవిత్రను తెలియజెప్పే అంశాలతో ఆనంద్ దర్శకత్వంలో రవికిరణ్ నిర్మించిన తరం లఘు చిత్రంలో ఆదోని వైసీపీ నాయకుడు, 34వ వార్డు కౌన్సిలర్ లలితమ్మ భర్త, బ్రాహ్మణ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు వెల్లాల మధుసూదనశర్మ నటించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్రం భూదాన్‌పోచంపల్లి మండలం జిబ్లక్‌పల్లె పరిసర ప్రదేశాల్లోని తెలంగాణ బ్రాహ్మణసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు స్వగృహంలో షూటింగ్ జరిగింది. ఈ షూటింగ్ మూడు రోజులపాటు చిత్రీకరించి నేటితో పూర్తి అయినట్లు ఆదోని వైసీపీ నాయకుడు మధుసూదనశర్మ తెలిపారు. ఇందులో జంధ్యం వేసుకున్న బ్రాహ్మణుడు ఎలా ప్రవర్తించాలి, ఆచారాలు, వ్యవహారాలు, సంప్రదాయాలు, పవిత్రతను ఈ లఘుచిత్రంలో ఉంటుందని తెలిపారు. తాను ఈ చిత్రంలో నటించినందుకు సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.

# యువగళం పాదయాత్రకు 2000 వేల కిలోమీటర్లు

**కర్నూలు న్యూసిటీ, జూలై 11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మంగళవారం నాటికి 2 వేల కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆయనకు సంఘీభావంగా కర్నూలు పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షులు ఎస్ అబ్బాస్ అధ్వర్యంలో నగరంలోని 14వ వార్డు బుధవార పేటలో పెట్రోల్ బంకు వద్ద కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, కోడుమూరు ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్‌లు ముఖ్యులుగా హాజరయ్యారు. ఈసందర ్భంగా బిటి నాయుడు మాట్లాడుతూ 95 శాతం హామిలు అమలుచేశామన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాటలేవైతే ఉన్నాయో అవన్ని బూటకాలు అని చెప్పడానికి నిదర్శనం అన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లకు చేరుకోవడం ఈయాత్ర ముందుకు నడవడానికి కారణం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అనేక ఇబ్బందులకు గురవుతున్న వర్గాల ప్రజల మద్ ్దతు లోకేష్‌ను అన్ని కిలోమీటర్లు నడిపించాయన్నారు. అబ్బాస్ మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర యువగళం పేరైనప్పటికి ఇది ఒక యువతకే కాకుండా పాదయాత్ర జరుగుతున్న ప్రతిచోట అన్ని వయసుల వారు అన్ని వృత్తుల వారు లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపినాథ్‌యాదవ్, ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, తెలుగుయువత సభ్యులు పేరపోగు రాజు, శ్రీదర్, నరేంద్రనాథ్, సందీఫ్, రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు గున్నా మార్కు, రవికుమార్, పిహనుమంతరావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకోవాలి

**కల్లూరు, జూలై 11, ప్రభాతవార్త:** విలువలు తెలియని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నోరును అదుపులో పెట్టుకోవాలని పాణ్యం నియోజకవర్గ పరిధిలోని అర్బన్ వాలంటర్లు హెచ్చరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వాలంటీర్లనుద్దేశించి బహిరంగసభలోమాట్లాడిన మాటలను వెనక్కు తీసుకోని వాలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విలువలు తెలియని పవన్ అందరిని తప్పుగా మాట్లాడితే సహించమని పేర్కొన్నారు. మహిళా వాలంటీర్లుమాట్లాడుతూ జగనన్న మాకు బ్రతుకుదెరువు కల్పిస్తే పవన్ కళ్యాణ్ మమ్ములను కించపరుస్తు మాట్లాడడం తగదన్నారు. మా నగరానికి వస్తే మా సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం వారు పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ వాలంటీర్ల ఐక్యత వర్థిల్లాలి అంటూ నినాదాలు చేస్తు పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో కల్లూరు అర్బన్‌లోని వార్డు వాలంటీర్లు, డిప్యూటి మేయర్, పలువురు కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మాగ్రామంలో ఎలాంటి వర్గాలు లేవు

**నందవరం, జూలై 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీలోఎలాంటి వర్గాలు లేవని, ఉండేది ఒక బి వి వర్గమేనని మాజీ సర్పంచ్ ఖాసీం వలి, మాజీ ఎల్ ఎల్ సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి నాయకులు మాజీ వైస్ ప్రసిడెంట్ దేవపాల్, శిఖామణి, సపోగు, ఏబు, పరంపోగు ఆనంద్, ఇంకా కొందరు నందవరం సీనియర్ నాయకుడు మాధవరావు దేశాయ్ అధ్వర్యంలో టిడిపిలోకి చేరినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టించారు. ఎలాంటి వర్గ విభేధాలు మాగ్రామంలో లేవని మేం వైసీపీ పార్టీకి చెందినటువంటి వారు కాదని తెలిపారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జయనాగేశ్వర్‌రెడ్డి గెలుపుకోసం మండలంలోని మాచాపురం గ్రామంతో పాటు అన్నిగ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పసుపుజెండాను రెప రెపలాండించి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. నందవరం మండలం టిడిపి కన్వీనర్ చిన్నరాముడు, టిడిపి నాయకులు గురురాజ దేశాయ్, మాజీ సర్పంచ్ రామన్నగౌడ్, దానియేలు, శివ, మాచాపురం టిడిపి కార్యకర్తలు మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, వెంకటరాముడు, వలి, దావీదు, శివసాయి, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి ఎస్ఓపై చర్యలు తీసుకోవాలి

**నంద్యాల టెక్కె, జూలై 11, ప్రభాతవార్త:** గోస్పాడు మండలంలోని కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని లక్ష్మిప్రసన్న పట్ల అశ్రద్ద చూపిన ఎస్ఓపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత విప్లవ విద్యార్థి సంఘం డివిజన్ కార్యదర్శి పిచ్చిక లోకేష్ అఖిల భారత విప్లవ మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి కృష్ణవేణిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కెజిబివి పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న లక్షీ ్మప్రసన్న విషపురుగు కాటుకు గురయి ప్రాణపాయస్థితిని ఏర్పడిందన్నారు. విద్యార్థినికి మెరుగైన చికిత్స అందించకుండా ఎస్ఓ నిర్లక్ష్యదోరణితో అశ్రద్దగా వ్యవహరించడం శోచనీయం అన్నారు. అనేక పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నప్పటికి అవి వెలుగులోకి రావడం లేదని ఎప్పుడు ఊరిబయట ఏర్పాటు చేస్తున్న పాఠశా లల్లో వర్షాకాలం సమయంలో విషపురుగులు వచ్చే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు విషపురుగల బారీన పడకుండా ప్రతే ్యక చర్యలు చేపట్టి ప్రమాదాల నుండి రక్షించాలని ఇందుకోసం ప్రభుత్వం ప్రతే ్యక చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారుఎస్ఓపై చర్యలు తీసుకోవాలని విద్యార్థినికి మెరుగైన చికిత్సకు అందించేందుకు అయ్యే ఖర్చును భరించాలని డిమాండ్ చేశారు.

# విషపురుగులకు నిలయంగా నందమూరినగర్

– నందమూరినగర్‌లో రోడ్లు, డ్రైనేజి ఏర్పాటు చేయండి

**నంద్యాల, జూలై 11, ప్రభాతవార్త:** నంద్యాల శివారులోని మున్సిపల్ పరిధిలోని నందమూరినగర్ కాలనీ వాసులు రోడ్లు లేక డ్రైనేజిలు లేక విషపురుగులకు నిలయంగా మారిన ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, వుశేని, నాయక్, ఆదినారాయణ, దాసు, కరిముల్లాలు మంగళవారం మున్సిపల్ చైర్మన్ మాబున్నిసాకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ 1982లో నందమూరినగర్ ఏర్పడిందని 41 సంవత ్సరాలు అయినప్పటికి ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజి, కాల్వలు, వీధి దీపాలు లేక అవస్థలు పడుతున్నారని చిన్న వర్షపు నీరుకే కాలనీ అంతా బురదమయం అయి ఉంటుందన్నారు. పాములు, తేళ్లతో ఈప్రాంత వాసులు సహజీవనం చేస్తు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈప్రాంత ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నా అస్తిపన్ను, నీటి పన్ను, కొళాయి పన్ను, కరెంటు బిల్లులు, చెత్తపన్నులు కడుతున్నారని మున్సిపల్ అధికారులు కనికరం చూపి ఈప్రాంతం అభివృద్ధి చేయాలని ఈప్రాంత వాసులు అంటురోగాల బారీన పడకుండా విషపురుగుల బారీన పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# భగవద్గీత బోధించిన శ్రీకృష్ణుడే జగద్గురువు

– గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణుడే

**కర్నూలు విద్య, జూలై 11, ప్రభాతవార్త:** అషాడమాసం గురుపౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం కర్నూలు టౌన్ డాక్టర్స్ కాలనీ నందు త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర ్భంగా త్రైత సిద్ధాంత అదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు త్రైత సిద్ధాంత భగవద్గీతలో శ్రీకృష్ణుని నిజభావంను పొందుపరిచారు. శ్రీకృష్ణుడే జగద్గురువు అని నిరూపించారు. ప్రతిమనిషి త్రైత సిద్ధాంత భగవద్గీత చదివి గురుపౌర్ణమి రోజున శ్రీకృష్ణ పరమాత్మనే గురువుగా పూజించాలని తెలిపారు. గురువు గుండ్రాయి లాంటి వాడు సామెతగా అనేడి వారు అది అంతం లేని గుండ్రాయికి మొదలు, చివర అనేవి ఉండవు. పరమాత్మ కూడ ఆది అంతం లేని వాడు కాబట్టి అలా పోల్చారు. దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి. అషాడమాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వల్ల గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడు ని జగద్గురువుగా భావించి గురుపూజ చేయ్యాలి. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి కర్నూలు కమిటి అధ్యక్షుడు, సభ్యులు నాగయ్య, కళ్యాణ్, వాసు, వెంకటేష్, మహేష్, జగన్, రాజేశ్వరీ, మధు, వాణి, దివ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి

: కార్పొరేట్ షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకోవాలి
: పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్




**కర్నూలు జూలై 11, ప్రభాతవార్త:** నిరుద్యోగ సమస్యతో నిరాశాతో ఉన్న యువకులను కర్నూల్ నగరంలో ఉన్న షాపింగ్ మాల్, సూపర్ మార్కెట్లపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక కర్నూల్ పట్టణంలో గోకారి భవన్ నందు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ఉన్నటువంటి రిలయన్స్, విశాల్ మార్ట్, స్మార్ట్ బజార్‌వాల్ మార్ట్, రిలయన్స్ ట్రెండ్స్, స్పెన్సర్, సోనోవిజన్, జ్యోతి మాల్, చంద్ర బ్రదర్, డ్రెస్ సర్కిల్ నందు పనిచేస్తున్నటువంటి నిరుద్యోగ యువతను యువకులను ఎనిమిది గంటల పని కాకుండా 10 నుండి 12 గంటల వరకు పనిచేసుకుంటూ శ్రమ దోపిడి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులతో అలమటిస్తున్నటువంటి యువత నిరాశను ఆసరాగా తీసుకొని పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా నిరుద్యోగుల రక్తాన్ని జలగ లాగా పీడిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి అధికారులు షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకుని నిరుద్యోగ యువతకు శ్రమకు తగ్గట్లు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రత్యక్షంగా షాపింగ్ మాల్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాము, నాయకులు సాయి, లోకేష్, మొదలైన వారు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకం ద్వారా అందరికి లబ్ది

**ఆస్పరి,జూలై 11,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా పెండింగ్‌లో ఉన్న ప్రతి పనిని లబ్దిదారులకు వెంటనే పరిష్కారం చూపుతామని తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఓ రాణెమ్మలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నహోతూరు,నగరూరు గ్రామాల్లో జగనన్న సురక్ష పథకాన్ని సర్పంచ్‌లు గూళ్యం హరికృష్ణ,సావిత్రమ్మల అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సొసైటీ ఛైర్మన్ కట్టెల గోవర్ధన్,ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త సుంకర రామాంజనేయులు,కెడిసిసి జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య,జెసిఎస్ కన్వీనర్ బసవరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసమస్యలను,పౌరసేవలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించే లక్ష్యంతోనే ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గూళ్యం మౌనిక,వైకాపా మండల కోకన్వీనర్ పురుషోత్తంరెడ్డి,మండల నాయకులు తిమ్మప్ప, తెవుల ప్రకాష్ యాదవ్,ఈఓఆర్‌డి సూర్య నరసింహరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు వీరేష్, చిన్న వెంకటేష్,నగరూరు మాజీ ఎంపిటిసి మురళీమోహన్,ఎంపిటిసి శంకరప్ప,సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలు,కులాల అభ్యున్నతి కోసం నారా లోకేష్ పాదయాత్ర

**ఆలూరు,జూలై 11,ప్రభాతవార్త :** సమాజంలో అన్ని వర్గాలు,అన్ని కులాలు ఏ విధంగా వెనుకబాటుకు గురవుతున్నాయో అధ్యయనం చేస్తూ వారి అభ్యున్నతి కోసం నారా లోకేష్ యువగళం అనే నినాదంతో పాదయాత్ర చేపట్టారని ఆలూరు టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్,జిల్లా టిడిపి ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి నరసప్పలు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కి.మీలు పూర్తయిన సందర్భంగా ఆలూరు టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు మంగళవారం ఆలూరు మండల తెదేపా నాయకులు 2కి.మీలు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలు,మహిళలు, రైతులు, నిరుద్యోగులు,అన్ని వర్గాల వారి సమస్యలు తెలుసుకుంటూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు,ఎంపిటిసి భాస్కర్,జిల్లా టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి నాగరాజు,మండల కార్యదర్శి అరికెర రాముడు,జిల్లా పార్లమెంట్ ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి ఈరన్న,జిల్లా ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్ము రామాంజి,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి సురేంద్ర,పట్టణ అధ్యక్షుడు శేఖర్,తాలుక తెలుగు యువత నాయకులు సోమశేఖర్‌నాయుడు,బిసి సంఘం కార్యదర్శి రాజశేఖర్, మండల కార్యదర్శి లక్ష్మీపతి,ఎంపిటిసి చిన్నయాదవ్,యూత్ లీడర్ రాము, కమ్మరచేడు కుమార్,సీనియర్ నాయకులు ముద్దరంగ,జిలాన్‌సాబ్,మరకట్టు వెంకటేశులు,పెద్దలు ఆలూరు మహేష్,రామాంజనేయులు,హనుమప్ప, హులేబీడు వసికేరప్ప, బాలరాజు,బిలేహాల్ బసప్ప,తుంబళబీడు ఆనంద్, హత్తిబెళగల్ షేక్షావలి,మూర్తి,మొలగవల్లి సూరి, నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబు -మాండ్ర

**నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విధానాలతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నాశనం చేశాడని ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామం నుండి టిడిపి చేపట్టిన భవిషత్తు గ్యారెంటీ నియోజకవర్గం బస్సుయాత్రను ఆయన ప్రారంభించారు. బస్సుయాత్ర నందికొట్కూరుకు చేరుకోగా కోటవీధిలోని శ్రీసూర్యనారాయణస్వామి, శ్రీఆంజనేయస్వామి దేవాలయాలలో మాండ్ర శివానందరెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పొట్టిశ్రీరాములు, డా.బి.ఆర్.అంబేద్కర్, పటేల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర ఈ రోజుకు 2000కి.మీ.చేరుకోవడంతో పటేల్ సెంటర్‌లో కేక్ కట్‌చేసి స్వీట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, టిడిపి నాయకులు వీరం ప్రసాదురెడ్డి, కడియం వేంకటేశ్వర్లు, పల్లె రఘునాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, కాకరవాడ చిన్న వెంకటస్వామి, ఐటిడిపి ముర్తుజావలి, పాణ్యం వేణుగోపాల్, వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు విశేష స్పందన

**హొళగుంద,జూలై 11,ప్రభాతవార్త :** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2వేల కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మండల తెదేపా నాయకులు స్థానిక బస్టాండ్ నందు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బస్టాండ్ నుండి పాదయాత్రగా వెళ్లి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్,వాల్మీకి మహర్షిల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పయ్య మాట్లాడుతూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం యువగళం అనేనినాదంతో పాదయాత్ర చేపట్టి 2వేల కి.మీలు పూర్తి చేయడం జరిగిందని అందులో భాగంగా నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా పాదయాత్ర చేపట్టి సంఘీభావం తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తుంబళం గాదిలింగ,ఆదాం,మాజీ కోఆప్షన్ మెంబర్ ఎ సమీవుల్లా,ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,వందవాగిలి శేషప్ప,టిఎన్ఎస్ఎఫ్ మల్లికార్జున, నబీరసూల్,వీరేంద్ర,హబీబుల్లా,డికె వీరేష్,జుమ్మా సలీం,యువనాయకుడు మోయిన్,తిక్కస్వామి, మల్లయ్య,తిప్పేష్,ఈరన్న,యువకులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సరైన సమయానికి బస్సు నడపాలి

**ఆదోని రూరల్,జూలై 11,ప్రభాతవార్త:** కామవరం,చిరుతపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం సరైన సమయానికి నడపాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్(డిఎస్ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. మంగళవారం డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిపో ఇంచార్జ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు పూర్తిగా ఇబ్బంది పడుతున్నారన్నారు. సమయానికి బస్సు లేకపోవడంతో చిరుతపల్లి, మల్లనహట్టి గ్రామాల నుండి దాదాపు విద్యార్థులు 3కి.మీల మేర నడుస్తున్నారని కావున విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమయానికి బస్సు నడపాలన్నారు. పల్లె పల్లెకు బస్సు వేస్తామని చెప్పిన డిఎం స్పందించకపోవడం దారుణమన్నారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు చిన్న సురేష్,హరికృష్ణ,విష్ణు,విద్యార్థులు మేఘన,నాగలక్ష్మి,కవిత,శివ,నాగేష్,హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష - జడ్పీచైర్మేన్'

**తుమ్మలపెంట(కొలిమిగుండ్ల), జూలై 11, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్షా కార్యక్రమాన్ని తీసుకవచ్చారని ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. మంగళవారం మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని తహశీల్దార్ ధోనీ ఆల్‌ఫ్రైడ్, ఎంపిడిఓ ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కావాల్సిన వివిధరకాల సర్టిఫికెట్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, తోళ్లమడుగు సర్పంచ్ రాజారెడ్డి, లాయర్ మహేశ్వరరెడ్డి, సత్యాల్‌రెడ్డి, తుమ్మలపెంట లక్ష్మిరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకం సద్వినియోగం చేసుకోవాలి

**హాలహర్వి,జూలై 11,ప్రభాతవార్త :** జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ఆంటోని,తహశీల్దార్ మల్లికార్జునలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చింతకుంట,కొక్కరచేడు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులకు కుల,నివాస,ఆదాయ ధృవీకరణ పత్రాలను అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ధృవీకరణ పత్రాలు ప్రభుత్వం అర్హులైన వారికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేకపోతే అలాంటి వారు తమకు అర్జీలు సమర్పిస్తే పరిశీలించి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెట్టికంటమ్మ,స్పెషల్ ఆఫీసర్ రామాంజనేయులు,చింతకుంట,కొక్కరచేడు సర్పంచ్‌లు సద్దాంహుస్సేన్,మన్మథరెడ్డి,ఈఓపిఆర్‌డి మల్లికార్జున,పంచాయతీ కార్యదర్శులు రామాంజనేయులు,శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కళాశాలగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల

**కర్నూలు రూరల్,జూలై 11,ప్రభాతవార్త :** బిజిఎస్ ఎక్సలెంట్ గ్రూపు వారు ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ప్రోగ్రాం కింద నందికొట్కూరు రోడ్డులోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలను ఉత్తమ కళాశాలగా ఎంపిక చేసినట్లు డిగ్రీ ప్రిన్సిపల్ డా.పౌలీన్ సుస్సి ఆనందాన్ని వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ జాబ్ మేళాలో 8కంపెనీలు పాల్గొన్నాయి. 56మంది విద్యార్థినీలు ఎంపికైనారని కరస్పాండెంట్ సిస్టర్ రాజమ్మ విద్యార్థినీలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సుగుణ,కెజియా రాణి,విద్యార్థినీలు పాల్గొనా న్నరు.

# లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

**ఆస్పరి,జూలై 11,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో కుప్పం నుండి చేపట్టిన పాదయాత్ర 2వేల కి.మీలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి రామతీర్థం వరకు పాదయాత్ర నిర్వహించారు. ముందుగా 4రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బాణసంచా పేల్చి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు,మాజీ సొసైటీ చైర్మన్ నౌనేపాటి చౌదరి, మాజీ సర్పంచ్ వరదరాజులు,ముత్యాలరెడ్డి,సర్పంచ్ అంజినేయులు,ఎంపిటిసి నరసన్న,రాజ్‌కుమార్, సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ యువగళం జనగళంగా మారి ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. పాదయాత్ర జరుగకుండ అధికార పక్షం ఎన్ని కేసులు పెట్టినా బెదరకుండ 153రోజుల్లో 50శాతం లక్ష్యాన్ని అధిగమించి లోకేష్ పట్టుదల సాధించుకున్నారన్నారు. రాబోవు 2024ఎన్నికల్లో రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సంఘీభావ పాదయాత్ర కార్యక్రమానికి వచ్చిన నాయకులు,కార్యకర్తలకు మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్లు శ్రీనివాసగౌడ్,ఎస్ తిమ్మన్న,నాయకులు నర్సిరెడ్డి,రామచంద్రరెడ్డి, సుదర్శన్,నారాయణ,గోపాల్, ప్రసాద్‌రెడ్డి,వీరేష్,శ్రీనివాసులు,రంగస్వామి,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త:** ఏపీపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఇ.లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో స్తానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, యూనియన్ సీనియర్ నాయకులు జి.వెంకటేశ్వర్లు, జయన్న, భాస్కర్ మాట్లాడుతు కార్మికుల సంక్షేమానికి ఎంప్లాయిస్ యూనియన్ 72 ఏళ్ళుగా పోరాటం చేస్తున్నదని గతంలో 21 రోజులు పనిచేస్తే ఒక ఆఫ్ ఉండేదని ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం ఫలితంగా దానిని వారానికి ఒక ఆఫ్‌గా చేశారని, 9గంటల పని విధానాన్ని ఎనిమిది గంటలకు, 2012 డిషెంబర్ నెలలో జరిగిన వెరిఫికెషన్‌లో శతాబ్దికాలంగా ఆగిపోయిన కారుణ్య నియామకాలను ఇప్పించిన ఘనత యూనియన్‌దేనని, నిరంతరం కార్మికుల పక్షాన పోరాటం చేయడంలో ఏపీపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ ముందుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ఎం.బాష, ప్రసాద్,ఎ.వేంకటేశ్వర్లు, గఫార్, షపి, కోటేశ్వరరావు కార్మికులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు సంఘీభావం

**దేవనకొండ,జూలై 11,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కి.మీలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నుండి దేవనకొండ టర్నింగ్ వరకు పాదయాత్ర చేపట్టి నాయకులు,కార్యకర్తలు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలు, రైతులు, కార్మికుల భాదలు తెలుసుకోవడానికి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టారని ఈ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉచ్చీరప్ప,మల్లయ్య,ఆకుల వీరేష్,మలకన్న,మల్లికార్జునగౌడ్, డీలర్ బండ్లయ్య,సర్పంచ్‌లు భాస్కర్,చిన్న రామప్ప,హనుమంతు, వెంకటస్వామిగౌడ్,నాగేశ్వరరావు,నాగేష్,చిన్న రాముడు,తిమ్మప్ప,గిడ్డయ్య గౌడ్,రాజశేఖర్‌గౌడ్,లతీఫ్,రాజగోపాల్‌గౌడ్,తెలుగు యువత నాయకులు రాజాసాహెబ్, కాశీం,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పెద్దయ్య,బాలరంగడు,ఐటిడిపి నాయకులు రామాంజనేయులు,చాంద్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

# పవన్ వ్యాఖ్యలపై వాలంటరీలు ఆగ్రహం.. క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్..

**తుగ్గలి,జూలై 11,ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలపై వాలంటరీలు, ప్రజా ప్రతినిధులు,వైసిపి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఆర్టీసి బస్టాండ్ వద్ద, రాతన,జొన్నగిరి,పెండేకల్,జి ఎర్రగుడి గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాల్లోని సచివాలయ వాలంటరీలు,నాయకులతో కలిసి పవన్‌కళ్యాణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజల కోసం నిస్వార్థంగా సేవ చేస్తున్న వాలంటరీలను ఉమెన్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నారని పవన్ కళ్యాణ్ అనడం సరైన పద్దతి కాదన్నారు. అనంతరం ప్రధాన రహదారిపై పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అలాగే తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్.సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,వైస్ ఎంపిపిలు మల్లికార్జునరెడ్డి,ఎర్రనాగప్ప, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డి,కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి, రాతన ఉమామహేశ్వర్‌రెడ్డి,మోహన్‌రెడ్డి,రాంపల్లి నాగభూషణంరెడ్డి,జొన్నగిరి గుంతరఘు, సోమశేఖర్‌రెడ్డి,బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి,రాంపురం సర్పంచ్ కమల్‌భాష,గోవింద రాజులు గంగాధర్‌లతో పాటు ఆయా గ్రామాల వైసిపి నాయకులు,ప్రజాప్రతినిధులు,వాలంటరీలు తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

**పత్తికొండ,జూలై 11,ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని దేవనబండ సర్పంచ్ పొట్లపాడి ప్రవీణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేవనబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన సత్యనారాయణ, ఉపాధ్యాయుడు నాగేటి ప్రసాద్‌లను మరియు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి పదోన్నతి పొందిన రమేష్ నాయుడు, ఉపాధ్యాయులు అనసూయమ్మ,కదిరెప్ప నాయక్‌లకు ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగే కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు హనుమంత నాయుడు,ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్,గోవిందురాజులుకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. హనుమంత నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో వారిని శాలువా, పూలమాలతో సన్మానించి,బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పనిచేసి పదోన్నతి పొందిన,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను మా గ్రామం ఎప్పటికీ మరిచిపోదన్నారు. విద్యార్థుల విద్యాభివృద్దికి కృషి చేసిన వారిని ఆమె ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్‌రెడ్డి, వెంకోబ,హరినాథ్‌రెడ్డి,కాశన్న,ఉపాధ్యాయులు సోమన్న,లక్ష్మన్న,హేమ,సులోచన, లలిత,మంజుల,ఖలీల్,విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

**కొత్తపల్లి,జూలై 11,ప్రభాతవార్త:**

పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని కొత్తపల్లి ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ వినోద్‌కుమార్, దీపా నాగవేణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో డెంగ్యూపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ మురుగునీరు నిల్వలేకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి వాటి వలన సీజనల్ వ్యాధులు డెంగ్యూ , మలేరియా లాంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాత్రలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై కార్యక్రమం నిర్వహించాలన్నారు. దగ్గు, జ్వరం, జలుబు లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కమిటీ ఆఫీసర్ బాలక్రిష్ణయ్య, అయిషాబేగం, ఏఎన్‌యంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలను నాటడమే కాదు వాటిని సంరక్షించాలి

**నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త:** ఎవరైన కూడా మొక్కలను నాటడమే కాదు వాటిని సంరక్షించాలని నంద్యాల డి.యఫ్.ఓ.వేంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని నారాయణ స్కూల్ నందు వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన చిన్నరులతో మొక్కలను నాటించి వాటిని ఎలా సంరక్షించలి, మొక్కల వలన కలిగే ఉపయోగాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎఫ్.ఎస్.ఓ. కిరణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు సంఘీబావం

**వెలుగోడు,జూలై 11,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కి.మీ. పూర్తి చేసుకున్న సంధర్భంగా టిడిపి నాయకులు మూడు కి.మీ.పాదయాత్ర చేసి సంఘీబావం తెలిపారు. మంగళవారం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన సంఘీబావ యాత్రలో నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, పరిశీలకులు మురళీ పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, జగన్ పాలనలో ఆరాచకాలు, కేసులు పెరిగి పోయాయన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన మెనిఫెస్టో వైకాపా గుండెల్లో రైళ్ళు పరుగెడుతన్నాయని, చంద్రబాబు ఇస్తున్న భవిషత్తు గ్యారెంటీపై ప్రజలకు నమ్మకం కలిగిందని దీంతో టిడిపి సభలకు ప్రజాధరణ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నారపు శేషిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖలీల్‌ఖాన్, మొమిన్ రసూల్, హిదాయత్‌ఆలీఖాన్, అసర్‌వజీర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై11,ప్రభాతవార్త :**

శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం నాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ,బిల్వోదకం,గంధోధకం, పుష్పోదకం,శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

# 'రోడ్డు ప్రమాదంలో విద్యుత్ లైన్‌మెన్‌కు గాయాలు'

**కొలిమిగుండ్ల, జూలై 11, ప్రభాతవార్త :** మండలంలోని అంకిరెడ్డిపల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు - లారీ ఢీకొని విద్యుత్ లైన్‌మెన్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. కొలిమిగుండ్లకు చెందిన విద్యుత్ లైన్‌మెన్ జె.నాగరాజు పని నిమిత్తం కారులో తాడిపత్రికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు కారు లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో చికిత్స నిమిత్తం నాగరాజును తాడిపత్రికి తరలించారు.

# సువర్ణావకాశం జగనన్న సురక్ష

**నందికొట్కూరు,జూలై 11,ప్రభాతవార్త:**

పజల సమస్యలు సత్వరమే పరిష్కారించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకే అధికారులు వచ్చేలా జగనన్న సురక్ష ద్వారా కల్పించారని దానిని అందరు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో జగనన్న సురక్ష క్యాంప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యార్థులకు అవసరమయ్యే సర్టిఫికెట్లు, ఇతర సంక్షేమానికి సంభంధించిన మొత్తం 11 రకాల సేవలు సర్వీసు చార్జీలు లేకుండా ఉచితంగా తక్షణమే ఇవ్వడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని అర్హులైన వారు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మంజూరు అయిన సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ది అధికారి శోభారాణి, తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, సర్పంచ్ శ్రీమతి మాధవరం సుశీలమ్మ, ఉప సర్పంచ్ ఏసన్న, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు మాధవరం రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాను-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి,జూలై11,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన వైకాపా కార్యకర్త,జ్యోతిబాపూలే బాలికల పాఠశాల కమిటీ ఛైర్మెన్ అనకలగిడ్డయ్య కుటుంబానికి అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి భరోసా ఇచ్చారు.నిన్నటి దినం ఆదివారం అనకలగిడ్డయ్య ఇంట్లో నుంచి మెట్లు దిగుతూ ప్రమాదవశాత్తు కింద పడి మృతిచెందాడు.మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ద్వార ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి వెల్దుర్తికి చేరుకొని రవిరెడ్డితో కలిసి గిడ్డయ్య ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి అధైర్యపడకండని భార్య క్రిష్ణవేణి,పిల్లలకు ధైర్యం చెప్పారు.కుటుంబ పెద్దను కొల్పోతే పరిస్థితి ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు.మీకు అంగీకారమైతే మీ పిల్లలను ప్రతిభ విద్యాసంస్థలో చదివించే బాధ్యత నాదేనన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ఆ కుటుంబానికి సిఎం సహాయనిధి నుంచి ఆర్థికసహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులు కోదండ,వెంకటనాయుడు,జి.యస్.ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సరిగా పాస్‌పుస్తకాలు అందించకపోతే ఎలా..!

:- గ్రామ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన ప్రజలు

:- తహశీల్దార్‌పై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

**పెద్దకడుబూరు,జూలై 11,ప్రభాతవార్త :** ప్రజలకు సరిగా పాస్‌పుస్తకాలు అందచేయడం లేదని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తహశీల్దార్‌పై నిప్పులు చెరిగారు. మంగళవారం మండల పరిధిలోని మురవని గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పాస్‌పుస్తకాలు సరిగా అందచేయడం లేదని అలాగే ఏదైన సమస్యపై తహశీల్దార్ కార్యాలయానికి వెళ్తే గంటల కొద్ది నిలబడాల్సిన పరిస్థితి వస్తుందని ప్రజలు ఎమ్మెల్యే ముందు వాపోయారు. ఒక మండల తహశీల్దార్ అయి నువ్వు ఏం చేస్తున్నావు చూసుకోవడం లేదా..ప్రజలు నా దగ్గర వారి సమస్యలు ధైర్యంగా చెబుతున్నారు నీకు అర్థంకావడం లేదా అని ఎమ్మెల్యే తహశీల్దార్‌ను నిలదీశారు. గ్రామంలో ఎక్కడ చూసినా సమస్యలు తిష్ట వేయడంతో ఎమ్మెల్యే సభకు కాస్త సమయం పట్టింది. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సమస్యలు వింటూనే నేను మళ్లీ మీ గ్రామానికి గడప గడపకు వస్తాను ప్రతి ఇంటికి తిరుగుతాను అప్పుడు కూడా మీకు ఏ సమస్య ఉన్నా నాకు ధైర్యంగా చెప్పాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొంతమంది ప్రజలు సర్పంచ్ ఎవరి ఇంటికి చెబితే వారింటికి మాత్రమే తాగునీటి కొళాయి వేయిస్తున్నారని ఎమ్మెల్యే ముందు చెప్పడం జరిగింది. ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని ఎవరైనా ప్రజలు సమస్య అని మీ ఇంటికి వస్తే అది తీర్చాలని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ మీకు ఏదైన సమస్య వస్తే మీ మండలంలో ఉన్న అధికారులు లేదా నాయకులకు చెప్పాలని వారు మీ సమస్యను పరిష్కరించకపోతే నాకు ఒక ఫోన్ చేయాలని తెలియజేశారు. అలాగే సంక్షేమ పథకాలు అందరికి అందే విధంగా చూస్తానని మంత్రాలయం నియోజకవర్గంలో నాలుగోసారి మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

# 99శాతం హామీలను నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం మాది

**వెలుగోడు,జూలై 11,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో 99 శాతం నెరవేర్చిన ఘనత వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానిదేనని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్తానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతు జగనన్న చేపడుతున్న సంక్షేమ పథకాలు వాటి అమలు తీరు దేశానికే ఆదర్శమని, ఎలాంటి సర్వీసు చార్జీలు ఉచితంగా కులదృవీకరణ పత్రం, నివాసదృవీకరణ, భూ కొనుగోలు అనంతరం ఆన్‌లైన్ నమోదు వంటి సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతున్నదని అవసరమైన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మంజూరు అయిన సర్టిఫికెట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త శిల్పాభువనేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ చిన్నక్క, ఎం.పి.డి.ఓ. అమానుల్లా, తహాసిల్దార్ నారాయణరెడ్డి, ఎం.పి.పి. లాలం రమేష్, ఎం.పి.టి.సి. ఈశ్వరమ్మ, బీసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్వి శివశంకర్‌నాయుడు, హరికృష్ణ, షంషీర్‌ఆలీ, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, దేశం తిరుపంరెడ్డి, అంబాల ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

:- టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడుచౌదరి

**తుగ్గలి,జూలై 11,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడుచౌదరిలు పేర్కొన్నారు. టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం 2వేల కి.మీలు పూర్తయిన సందర్భంగా పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు రాతన గ్రామం నుండి పత్తికొండ మార్కెట్‌యార్డు ఎన్‌టిఆర్ విగ్రహం వరకు సంఘీభావంగా టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టి నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో నష్టపోయిన యువతకు నారా లోకేష్ అండగా నిలుస్తూ కష్టాల్లో ఉన్న రాష్ట్ర ప్రజానీకానికి భరోసానిస్తూ యువగళం పాదయాత్ర ముందుకు సాగడం చాలా గర్వంగా ఉందన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. వైస్ ఎంపిపి కొమ్ము వెంకటేష్,రాతన మనోహర్‌చౌదరి,తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మ,తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్,మోహన్‌తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొనా న్నరు.

# హనవాలు గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలి

**ఆదోని రూరల్,జూలై 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హనవాలు గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందించాలని సిపిఎం మండల నాయకులు భాష డిమాండ్ చేశారు. మంగళవారం సచివాలయం ముందు ఆందోళన చేసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు. అలాగే సూగూరు వైపు వెళ్లే ఆయకట్టు రస్తా గుంతల మయమైందని వెంటనే గరుసు వేసి చదును చేయాలన్నారు. ఎస్‌సి కాలనీ, లక్ష్మీపురం క్యాంపులో సిసిరోడ్లు,డ్రైనేజీలు నిర్మించాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద ఉన్న బావికి మోటర్ ఉన్నదని దానికి టాబ్‌లు బిగిస్తే వాడుకునే నీటికి ఉపయోగంగా ఉంటుందన్నారు. అంగన్‌వాడి భవనాల్లో కూడా బండలు మొత్తం అన్ని కుంగిపోయాయని వాటిని వెంటనే మరమత్తులు చేపట్టాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిని అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దస్తగిరి భాషా,సభ్యులు అబ్దుల్ రహీం,పాండు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'రజకులు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలి'

**పెద్దవెంతుర్ల(కొలిమిగుండ్ల), జూలై 11, ప్రభాతవార్త :** రజకులు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ తదితర అన్నిరంగాల్లో రాణించాలని ఎపి రజక ఐక్య సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు వేంపేట రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి ఆల్వకొండ మద్దిలేటి పిలుపునిచ్చారు. మంగళవారం కొలిమిగుండ్ల మండలంలోని పెద్దవెంతుర్ల గ్రామంలో 'చాకిరేవు వద్దు .. చదువే ముద్దు ..' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, రజకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రజక సోదరులు తమ పిల్లలను తప్పనిసరిగా చదివించాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని విద్యను కొనసాగించాలని సూచించారు. ఉన్నత చదువులతోనే రజకుల భవిష్యత్తులు మారతాయని పెర్కొన్నారు. ప్రభుత్వం రజకులు ఈర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ప్రోత్సాహం అందించాలని రాంబాబు, మద్దిలేటి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఓబులేషు, మధు, తిమ్మయ్య, పెద్దకృష్ణ, పాపయ్య, గురుబాబు, జెసి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

**హొళగుంద,జూలై 11,ప్రభాతవార్త :** వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మండల వాలంటరీలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బస్టాండ్‌లో పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాలంటరీలు మాట్లాడుతూ మహిళలను అగౌరవ పరుస్తున్న పవన్‌కళ్యాణ్‌కు పిచ్చి వచ్చిందో..లేక సైకో ప్రవర్తనగా ప్రవర్తిస్తున్నాడో అర్థం కావడం లేదన్నారు. అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలను వారి ఇంటివరకు చేరవేస్తున్నామని అలాంటి వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. పవన్‌కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. మరోసారి వాలంటరీల మీద పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకునేప్రసక్తే లేదన్నారు.

# నిత్యన్నదాన వితరణ పథకంకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,జూలై11,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు హైదరబాధ్ వాస్తవ్యులు దుగ్గిరాల అనంతరామ శర్మ కుటుంబ సభ్యులు రూ.1,0 1,000/-ల విరాళము,అదే విధంగా హైదరబాధ్ వాస్తవ్యులు గరిమిలా హిమవాణి అనుదాత రూ.1,01, 000/-లన విరాళమును,ఇరువురు దాతలు విరాళమును విడివిడిగా దేవస్థానం అదికారి నాగారాజుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

# పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

**దేవనకొండ,జూలై 11,ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వాలంటరీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామసచివాలయ పరిధిలో పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల జడ్‌పిటిసి రామకృష్ణ(కిట్టు) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ పట్ల పవన్‌కళ్యాణ్ చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. పవన్‌కళ్యాణ్ వాలంటరీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు హనుమంతరెడ్డి,రాకేష్‌రెడ్డి,యూసుఫ్‌భాష ,పెనుమాడ రామాంజనేయులు,మద్దిలేటి,అశోక్, వాలంటరీలు రాజశేఖర్,మధు,ప్రసాద్, నాగరాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

